



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబరు 23, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## 'జూబ్లీహిల్స్'పై నేడు కేసీఆర్ దిశానిర్దేశం



**ఎర్రవల్లి నివాసానికి వెళ్లనున్న**

**ఉపఎన్నిక ఇన్‌చార్జ్‌లు, స్టార్ క్యాంపెయినర్లు**

**ప్రచార ఎజెండాతోపాటు సమావేశాలు, ర్యాలీల నిర్వహణపై సూచనలు**

**కేసీఆర్‌తో సమావేశమైన కేటీఆర్, హరీశ్‌రావు**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ ఉపఎన్నిక నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారపర్వంపై దృష్టి కేంద్రీక రించింది. ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గురువారం కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఎర్రవల్లి నివాసంలో జరిగే ఈ భేటీకి రావాల్సిందిగా పార్టీ అభ్యర్థితోపాటు పార్టీ డివిజన్ ఇన్ చార్జ్‌లు, స్టార్ క్యాంపెయినర్లు, ప్రచారంలో పాల్గొంటున్న కీలక నేతలు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు ఆహ్వానం అందింది. గురువారం జరిగే భేటీలో పార్టీ ప్రచార వ్యూహం, సమన్వయం, ప్రచార ఎజెండాపై కేసీఆర్ దిశానిర్దే శం చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు బుధవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్ తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపఎన్నికలో

(మిగతా 2వ పేజీలో)





## సీఎంకు జూపల్లి ఫిర్యాదు..రిజ్వీ వీఆర్ఎస్

## స్థానికంపై నేడు నిర్ణయం!

**సీఎం అధ్యక్షతన భేటీ కానున్న మంత్రివర్గం**

**న్యాయ నిపుణుల సలహాపై చర్చించే చాన్స్!**

**ఎస్ఎల్‌బీసీ కాంట్రాక్టు రద్దు ..?**

**కాళేశ్వరం టెండర్లకు ఓకే?**

హైదరాబాద్: స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్లే అంశంపై రాష్ట్ర మంత్రివర్గం గురువారం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోలు 9, 41, 42ల అమలును రాష్ట్ర హైకోర్టు నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విష యం విదితమే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయ నిపుణుల సలహా కోరింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్య క్షతన సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 4 గంటలకు కేబినెట్ సమావేశమై న్యాయ నిపుణులు ఇచ్చిన సలహాపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనుంది. అయితే పాత విధానంలో రిజర్వేషన్లను అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వుల్లో రాష్ట్ర హైకోర్టు చేసిన సూచనను అమలు చేయడం తప్ప ప్రభుత్వానికి మరో మార్గం కనిపించడం లేదు. ఇలావుండగా.. ఇద్దరుకు మించి సంతానం కలిగినవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని పంచాయతీ రాజ్ చట్టంలో ఉన్న నిబంధనను ఎత్తివేసే అంశంపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. ఆ మేరకు చట్ట సవరణ కోసం ఆర్డినెన్స్



జారీ చేసేలా గవర్నర్‌కు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించనుంది. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగాల నిర్మా ణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్‌తో 2005 ఆగస్టు 25న చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖలోని స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫారసులపై కూడా రాష్ట్ర మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. ఒప్పందం రద్దు చేస్తే

(మిగతా 2వ పేజీలో)



## రెండేళ్లలో ఉస్మానియా

**ఉన్నతాధికారులతో బుధవారం తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

**కొత్త ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో కొత్తగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి భవన సముదాయాల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వందేళ్ల అవసరాలకు తగినట్లుగా కొత్త ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై బుధవారం ఆయన తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన పనులతో పాటు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్టు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని, అవసరమయ్యే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి ప్రణాళికలో మార్చురీ గది నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. రోడ్డుకు సమీపంలో ఉండేలా మార్పులు చేయాలని సూచించారు.

**రోడ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి**

ఆసుపత్రి చుట్టూ ముందుగా రోడ్లు నిర్మించి, స్థానికులకు ఇబ్బందులు కలగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు కూడా ఇప్పటినుంచే రూపొందించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణ పనుల

(మిగతా 2వ పేజీలో)




## రవాణా చెక్‌పోస్టులు రద్దు

**ఏసిబి నివేదిక ఆధారంగా...**

**చెక్‌పోస్టుల స్థానంలో ఏఎన్‌పిఆర్ అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులోకి..**

## ఫిరాయింపుల విచారణ తిరిగి షురూ!

**18 రోజుల విదేశీ పర్యటన నుంచి నేడు నగరానికి స్పీకర్ బృందం**

**రేపు స్పీకర్ ఎదుట ఆ నలుగురిపై బీఆర్ఎస్ వాదనలు**

**ఈ నెల 30న ముగియనున్న సుప్రీంకోర్టు గడువు**

**విచారణ గడువు పొడిగించాలని కోర్టును కోరనున్న స్పీకర్?**

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ తిరిగి ప్రారంభం కానుంది. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) సదస్సులో పాల్గొనేందుకు విదేశీ పర్యటనకు వెళ్లిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం హైదరాబాద్‌కు చేరుకుంటారు. బార్బడోస్, ఫ్రాన్స్, లండన్, ఇటలీలో స్పీకర్‌తోపాటు మండలి చైర్మన్, వైస్ చైర్మన్, అసెంబ్లీ కార్యదర్శితో కూడిన ప్రతినిధి బృందం 18 రోజుల పర్యటన అనంతరం రాష్ట్రానికి చేరుకుంటోంది. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలపై ఈ నెల 30లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పీకర్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత నెలలో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన స్పీకర్ సెప్టెంబర్ 29 నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభించారు. ఫిరాయింపు ఆరోపణలు



ఎదుర్కొంటున్న నలుగురు ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని బీఆర్ఎస్ న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కూడా ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల న్యాయవాదులు



## పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లు



# నారాయణపూర్ సగర ఉప్పరి సామాజిక వర్గంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగి!



**నాటినుండి నేటి వరకు చదువుకునే సగర యువతకు విద్యార్థులకు అతనే ఒక ఆదర్శం.!**

**పనికి పంపించే పిల్లలను పాఠశాల వైపుకు నడిపించిన విద్యావేత్త గొల్లూరి రాములు సగర**

**గొల్లూరి రాములు సగరపై వార్తమిర్రర్ ప్రతినిధి ప్రత్యేక కథనం**

మునుగోడు నియోజకవర్గంలో సగర (ఉప్పరి )సామాజిక వర్గం లో చదువుకు దూరంగా ఉండే సగర (ఉప్పరి) సామాజిక వర్గం.! పిల్లలను పాఠశాలకు పంపించకుండా ఉప్పరి మేస్త్రి పనికి పంపించేవారు, రాను రాను సుమారుగా ఏడవ తరగతి పూర్తికాగాని తండ్రికి తోడుగా మేస్త్రి పనికి తీసుకువెళ్లే వారు సగర (ఉప్పరి) కులంలో ఆనవాయితీగా వస్తుంది, విద్యకు ఇది దూరమవుతుంది 1968 లో హెచ్ ఎస్ సి పూర్తిచేసిన మొట్టమొదటి వ్యక్తి గొల్లూరి రాములు సగర హెచ్ ఎస్ సి చదివి సగర ఉప్పరి సామాజిక వర్గంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగిగా నిలిచాడు, 1977లో నీటిపారుదల శాఖ లో ఉద్యోగం పొంది,నల్లగొండలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ గ్రామానికి వచ్చిన ప్రతి సందర్భంలో పిల్లలను పంపించాల్సింది పనికి కాదు పాఠశాలకు పంపించాలని తెలిపేవారు, మీరే కష్టపడి పనిచేసిన ఇల్లు గడవానీ స్థితిలో ఉన్నారు రేపు మీ పిల్లల పరిస్థితి కూడా ఇలాగే ఉంటుంది అని పదేపదే చెబుతూ సగరులో చైతన్యాన్ని తీసుకువచ్చారు,



**పనికి కాదు..!**
**పాఠశాలకు పంపిద్దాం.!**

మన పిల్లలని మనం ఎంత కష్టపడి అయినా వారిని ఉన్నత చదువులు చదివిపిస్తే వారు ఉద్యోగాల్లో స్థిరపడతారని, చదువుతో వారి పరివర్తన, నడవడిక,సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయక సహకారాల వంటి గుణాలను పెంపొందించుకుంటారని తెలిపేవారు గ్రామానికి వచ్చిన అనేక సందర్భాల్లో సగరులకు తెలిపేవారు

**మగ పిల్లలనే కాదు ?**
**ఆడపిల్లలను కూడా చదివిద్దాం!**

పిల్లలను చదివించి వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు చూపించాలని, మగ పిల్లలనే కాదు ఆడపిల్లలను కూడా చదువుపించాలని విద్య విలువలను, చదువులపై అవగాహన కల్పిస్తూ తన ఇద్దరు కుమారులను ఇంజనీరింగ్ విద్యను అందించి, కూతురిని కూడా చదువుపించి, విద్య పట్ల వారికున్న స్ఫూర్తిని చూపించారు గొల్లూరి రాములు సగర నాటి నుండి చదువు విలువ తెలుసుకున్న సగర సామాజిక వర్గం గొల్లూరి రాములు మాటలు విన్న సగరులు పిల్లలను పనికి తీసుకు వెళ్లకుండా పాఠశాలకు పంపించేవారు ప్రతి ఇంట్లో 10వ తరగతి చదివిన పిల్లలు ఉండడం విశేషం ఆ పై చదువులు కూడా చదివేవారు తక్కువగా ఉండేవారు ఆ రోజుల్లో

**గొల్లూరి రాములు సగర మాటలను స్ఫూర్తిగా తీసుకున్న గొల్లూరి బుగ్గ రాములు**

పిల్లలకు చదువు ఎంత అవసరమో అర్థం చేసుకున్న గొల్లూరి బుగ్గ రాములు తన చిన్న కుమారుడిని పట్టుదలతో ఎంబీబీఎస్ చదివించి డాక్టర్ నీ చేయడం, కూతురిని కూడా ఉన్నత చదువులు చదివించడం వడ్డేపల్లి ముత్యాలు తన కుమారుడు వడ్డేపల్లి శీను సాగర్ పోలీస్ కావడం,తో సగర ఉప్పరి సామాజిక వర్గం లో అందరి దృష్టి పిల్లల చదువుపైనే పడింది దాంతో కష్టపడి పనిచేసే తమ పిల్లలని చదువుపించాలని పట్టుదల సగరులో పెరిగింది. పిల్లలని నాటి నుండి సగర (ఉప్పరి) యువత, యువతులు ఉన్నత చదువులు చదివి నేడు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా, సైంటిస్టులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంతోమంది స్థిరపడ్డారు, బొంబాయి, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు, ఉన్నత చదువుల కోసం మాస్టర్స్ డిగ్రీల చదువుకై అమెరికా, లండన్, పలు దేశాలకు ఖండాంతరాలు దాటి నేడు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు, గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారు విదేశాల్లో స్థిరపడ్డారు

... వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్
రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్ : పట్టణాల్లోని పేదలకు జి ప్లస్ 1 తరహాలో ఇందిరమ్మ ఇండ్లు క ట్టుకునే అవకాశం కల్పించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహా ని ర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మం త్రి హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పక్కా ఇంటి వసతిని కల్పించేలా ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేస్తున్నామన్నారు. కనీసం 30 చదరపు మీట ర్ల విస్తీర్ణంలో జి ప్లస్ 1 తరహాలో ఇంటిని ని ర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. గ్రౌండ్ ఫ్లోర్లో 200 చదరపు అడుగులు మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగులు నిర్మించుకునేలా ఈ మేరకు జీఓ ఎంస్ నెం 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. పట్టణ ప్రాం తాల్లో పేదలకు పక్కా ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతో పాటు, స్థలాల కొరత ను దృష్టి లో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇచ్చామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, నగరాల్లోని పేదలు సొంత ఇంటిని నిర్మించుకోడానికి తగిన స్థలం లేక , అరకొర వసతులతో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుంటూ జీవ నం సాగిస్తున్నారని, వారి కోసం ఇం దిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. పట్టణాల్లో 60 చ దరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలోని రేకు ల షెడ్లు, ఇతరత్రా తాత్కాలిక ఏర్పాట్లుతో జీవిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి ఆర్ సిసి స్లాబుతో పక్కా ఇంటిని నిర్మించాలంటే తగిన స్థలం అందుబాటులో లేదని, ఈ సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రాం తాల్లో జి ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతిస్తూ,



ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు ప్రభు త్వం నిర్ణయం తీసుకుందన్నారు. జి ప్లస్ 1 విధానంలో పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులు 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 70 అడుగుల విస్తీర్ణంలో వేర్వేరుగా రెండు గదులతోపాటు, కనీసం 35.5 చదరపు అడుగుల్లో వంటగదిని నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు.


## ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం..

# అమెరికాపై ఆధారపడం: నెతన్యాహు

జెరూసలేం: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ దేశం(ఇజ్రాయెల్) అమెరికా రక్షిత ప్రాంతం కాదని, ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్ స్వయంగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టంగా తెలిపారు. ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అంటూ వ్యాఖ్యలు చేశారు.



గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో నెతన్యాహు సమావేశమయ్యారు. వాన్స్%-%నెతన్యాహు సమావేశంలో గాజా పరిస్థితి, హమాస్ కార్యకలాపాలు, యుద్ధానంతర పునరావాసం, అంతర్జాతీయ సాయంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో నెతన్యాహు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఉద్భవించే భద్రతా ముప్పులకు ఇజ్రాయెల్ సమాధానం చెప్పే అవకాశాలు తగ్గిపోతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అని స్పష్టం చేశారు. గాజా యుద్ధం తరువాత భవిష్యత్తు పరిపాలనపై అంతర్జాతీయ వర్గాలు వివిధ ప్రతిపాదనలు చేస్తుండగా నెతన్యాహు వ్యాఖ్యలు కీలకంగా మారాయి. అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, నెతన్యాహు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీ వాన్స్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్, అమెరికా ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, ఆ సంస్థ ఇకపై ఇజ్రాయెల్‌కు ముప్పుగా మారకుండా చూసుకోవడం, గాజాను పునర్నిర్మించడం వంటి అంశాలు సులభం కావు. కానీ మేము ఆశావహ దృక్పథంతో ముందుకు వెళ్తున్నాం' అని చెప్పుకొచ్చారు. గాజా సంక్షోభం తగ్గించాలంటే రాజకీయ స్థాయిలో సమగ్ర పరిష్కారం అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు. హమాస్ నిరాయుధీకరణతో పాటు పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోతే మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. నెతన్యాహు, వాన్స్ సమావేశం అనంతరం ఇరుదేశాల ప్రతినిధులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో..ఇజ్రాయెల్ భద్రతా హక్కును అమెరికా గౌరవిస్తుంది. గాజాలో మానవతా సాయం అందించడంలో ఇరుదేశాలు కలిసి పని చేస్తాయని పేర్కొన్నారు. గాజా యుద్ధం తగ్గుముఖం పట్టినా, రాజకీయ స్థాయిలో ఒప్పందాలు సాఫీగా సాగకపోవడం అంతర్జాతీయ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరిస్థితుల్లో నెతన్యాహు చేసిన వ్యాఖ్యలు గాజా భవిష్యత్తుపై కొత్త చర్చలకు దారితీశాయి.



## నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా నారాయణపురం ఎంపీఓ తీరు!

- ఇన్ని రోజులు డిపిఓ సునంద అండతో ఇష్టారాజ్యంగా వ్యవహారం
- కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయని వైనం
- తన తప్పులను కప్పిపుచ్చుకొని ఇతరుల తప్పులను వెతికి తీయడంలో ఆరు తేరిన ఎంపీఓ
- మండల పంచాయతీ అధికారి తీరు పలు విమర్శలకు
- గత 7 నెలల క్రితం ఈయన సర్వీసు తప్పుడు విధానంలో కొనసాగుతున్నాడని సూర్యాపేటకు చెందిన ఓ అనే వ్యక్తి ఫిర్యాదు

పంచాయతీరాజ్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేసిన... అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి వెనుక మర్మం డిపిఓ సునంద అండదండలేనన్నది నిర్వివాదంశం

కొంతమంది జిల్లా ఉన్నతాధికారులకు సంస్థాన్ నారాయణపురం ఎంపీ ఓ, జీ... హుజూర్ అన్న చందంగా వ్యవహరిస్తూ, వారి అండదండలతో మండలంలో తన ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని పుట్టపాక గ్రామపంచాయతీకి చెందిన ఒక భూ వివాదంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, తాను చెప్పినట్టు నడుచుకోలేదన్న కారణంతో సమస్యను రోజుకింత జఠిలం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పంచాయతీ కార్యదర్శి చెప్పిన విధంగా జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక లు పంపుతూ కోర్టు ఆదేశాలను సైతం ఖాతరు చేయకపోవడంతో బాధితులు వార్త మిర్రర్ దినపత్రికను ఆశ్రయించారు. తమ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటామని బాధితులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా , బాధితుల సమక్షంలోనే అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఫోన్ ద్వారా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినా ఫలితం లేకుండా పోయిందని వారు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో ఇద్దరు కలిసి తమ సమస్యను ఇప్పటివరకు పరిష్కరించకపోగా, తమను కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూతిప్పించుకుం టున్నారన్న బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పంచాయతీ అధికారిగా నరసింహారావు ఉద్యోగంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాల ద్వారా చేరారని సూర్యాపేట జిల్లా కు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు దాన్ని జిల్లా ఉన్నతాధికారులు కప్పి పెట్టడం అనుమానాలకు తావునిస్తోంది. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులతో కలిసి నరసింహారావు సర్వీస్ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్న ఆరోపణలు%జూ% వినిపిస్తున్నాయి. మండలంలో ఏపీవో గా బాధ్యతలన్నీ తానే నిర్వహిస్తున్నట్లుగా కలరింగ్ ఇస్తూ తన కిందిస్థాయి సిబ్బందిని ఎంపీఓ ఇబ్బంది పెడుతూ , గతంలో జిల్లాలో డిపిఓ గా పనిచేసిన సునంద అండతో తన ఇష్టారాజ్యంగా పంచాయతీ కార్యదర్శులు బదిలీలు చేపిస్తూ, తనకు నచ్చిన విధంగా ఎంపీ ఓ వ్యవహరిస్తున్న తీరుపై సొంత శాఖ సిబ్బంది మండిపడుతున్నారు. సంస్థాన్ నారాయణపురం ఎంపీఓపై వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగంలో చేరాడన్న ఓ వ్యక్తి ఫిర్యాదు పై జిల్లా పంచాయతీ అధికారి, డి ఎల్ పి ఓ ను విచారణ అధికారిగా నియమించగా... ఇప్పటికైనా తక్షణమే విచారణను జరిపించి సర్వీస్ బుక్ లో నరసింహారావు తప్పుడు సమాచారాన్ని ఇచ్చినట్లు తేలితే కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. అలాగే కోర్టు ఆదేశాలను కూడా బేకాతరు చేస్తూ పుట్టపాక గ్రామస్తులను ఇబ్బంది పడుతున్న తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధితులు కోరుతున్నారు.



## ఇన్స్పెక్టర్ దూది రాజును కలిసిన వివిఆర్

మర్రిగూడ(వార్త మిర్రర్):– ప్రముఖ పారిశ్రామిక వేత, వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మర్రిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో కలిసిన ఆయన, సిఐని రాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చింతపల్లి మండలం గడియ గౌరారం, గ్రామ పంచాయతీకి చెందిన, వరికుప్పల వెంకట్ రాములు, వివిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ, నాంపల్లి సర్కిల్ పరిధిలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు నేతృత్వంలో లాఅండ్ఆర్డర్ కంట్రోల్ లో ఉందని కొనియాడారు. చట్ట పరిధిలో నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాలలో ఆకతాయిల అల్లర్లు తగ్గిపోయాయన్నారు. గ్రామ స్థాయిలో పోలీస్ సేవలు అందరికి అందుబాటులో ఉన్నాయన్నారు

## బీహార్ పాలి'ట్రిక్స్'.. బీజేపీలోకి 'అనర్హత' ఆర్జేడీ నేత

పాట్నా: అసెంబ్లీ ఎన్నికల వేళ బీహార్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బీహార్‌లో నేతల జంప్ జిలానీ వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత అనిల్ సహానీ బుధవారం బీజేపీలో చేరారు. విశేషం ఏమిటంటే ఈయనను మూడేళ్ల క్రితం మోసం కేసులో సీబీఐ కోర్టు దోషిగా తేల్చి శిక్ష విధించటంతో అనర్హత వేటు పడి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని కోల్పోయారు. 2012లో ఆయన ఆర్జేడీ రాజ్యసభ ఎంపీగా ఉన్నప్పుడు ఫోర్జరీ విమాన టికెట్లు సమర్పించారని సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ కేసులో సీబీఐ కోర్టు విచారణ జరుపుతుండగానే 2020లో ఆర్జేడీ తరఫున కుర్హానీ నియోజవర్గంలో పోటీచేసి బీజేపీ నేత కేదార్ గుప్తను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచారు. మూడేళ్ల క్రితం కోర్టు అనిల్‌ను దోషిగా తేల్చటంతో అసెంబ్లీ సభ్యత్వం కోల్పోయారు. ఆ తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో కేదార్ గుప్త గెలిచి, రాష్ట్ర మంత్రి అయ్యారు. బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బీజేపీ జాతీయ కార్యదర్శి వినోద్ తావ్‌డేల సమక్షంలో అనిత్ సహానీ బీజేపీలో చేరు.



# బాల్య మిత్రుడికి ఆర్థిక సాయం

కల్వకుర్తి అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం నెమలికుంట తండకు చెందిన మూడవత్ నోకియా ఇటీవల ఓ రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంలో బాధితుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న అతని బాల్య మిత్రులు ఎస్.ఎస్.సి తరగతిలో కలిసి చదువుకున్న స్నేహితులు మానవీయత చాటుతూ, హైదరాబాదులోని హాస్పిటల్‌కి వెళ్లి అతనికి ఆర్థిక సహాయంగా రూ”26,000 అందించారు. చికిత్స ఖర్చుల కోసం తమ వంతుగా సహాయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తులసి రామ్, మల్లేష్, సంతోష్, బాలు, రాజు, శివలాల్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల బహిష్కరణ తో ప్రభుత్వాన్ని హెచ్చరించిన బీసీ జేఏసీ

కల్వకుర్తి అక్టోబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలో బిసి జేఏసి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో కి 42 శాతం రిజర్వేషన్ సాధనకై వినతిపత్రం అందజేశారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బీసీ జేఏసీ నేతలు ర్యాలీగా ఎంఆర్ఓ ఆఫీస్ వద్దకు నినాదాలు చేసుకుంటూ వచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ నేతలు సదానంద గౌడ్, రుక్కుల్ గౌడు,గోపాల్ మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్స్ అమల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్స్ సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గౌరవ ప్రధానమంత్రి ,రాష్ట్రపతిని కలిసి బిసి రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెంటు రాజన్న మార్చల సురేష్ సుధాకర్ శ్రీనివాస్,రమేశ్ , భానుచందర్,బాబీ దేవ్ భగత్ సింగ్,సురేందర్ గౌడు సోమాజీ,రామకృష్ణ, ధారమని గణేష్ మొదలగు రువు బీసీ చేసినట్లు పాల్గొన్నారు.




## ఘనంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ జన్మదిన వేడుకలు

### శాలువా తో సత్కరించిన లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శివ నేత

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజల భవిష్యత్తే ధ్యేయంగా , హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా, కనుమరుగైన చెరువులకు జీవం పోస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను తన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శివ నేత హైడ్రా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజుని తెలంగాణ ప్రజలు, డిఆర్ఎస్ మరియు హైడ్రా బృందాలు పండగలా జరుపుకుంటున్నాయని శివ నేత అన్నారు.




## న్యాయవాద అకాడమీకి కృషి చేస్తా గెలిపించండి

మిర్యాలగూడ అక్టోబర్ 23:-( వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదిశెట్టి శ్రీనివాస్ హైకోర్టు న్యాయవాది మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో ప్రచారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్య నారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డిలు హైకోర్టు న్యాయవాది పొదిశెట్టి శ్రీని వాస్ కు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా పోటీలో నిలిచినందున తనను గెలిపించాలన్నారు. మిర్యాలగూడ కోర్టుల న్యాయవాదులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు, తనకు ఓటు వేసి గెలిపిస్తే న్యాయవాదుల అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. బార్ కౌన్సిల్ ఆదాయ వ్యయ లెక్కలు చూయించే విధంగా మార్పులు తీసుకొస్తానన్నారు. కార్యక్రమంలో ఎజిపి గోదాల వెంకట్ రెడ్డి, న్యాయవాదులు సుదర్శనం రాంబాబు, కరణం లింగయ్య, కొంక వెంకన్న, చెలిమెల పద్మయ్య, మేక కుమార్ రెడ్డి, ధూపాటి మట్టయ్య, ఎండి.ఇబ్రహీం, మంద సైదులు, అలుగుబెల్లి సామ్రాజ్యం, రాయారపు భాస్కర్ నాయుడు, కందిబండ శ్రీనివాస్, డి రాజశేఖర్ నాయక్, కళ్యాణ్ బాబు, బత్తుల రమణ, ఈస్రం కరుణాకర్, పెద్దమాం కిరణ్ పాల్గొన్నారు

# వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

### కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ ప్రజలకు హామీ

ఎల్బీనగర్,22 అక్టోబర్: డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను తన పదవీకాలం పూర్తయ్యేలోపు సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ సంక్షేమ సంఘం పై అంతస్తు పనులకు 14 లక్షల 50 వేల తో శంకుస్థాపన, 39 లక్షల 50 వేల రూపాయలతో రోడ్డు పనులుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్స్ కాలనీలో గతంలో నాలుగు కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశానని, రోడ్ నెంబర్ 5 లో నెలకొని ఉన్న సమస్యలను త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకతీతంగా ప్రతి కాలనీలో ఉన్న సమస్య పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని కృత చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ విగ్నేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, వాటర్ వర్క్స్ అధికారిని భవ్య, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ కవిత, డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాను, ప్రకాష్, క్రిస్టియన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు హరిందర్



రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణయ్య, రాజు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రా రెడ్డి, అనంత రాములు, సత్యనారాయణ రెడ్డి, వాసుదేవ్, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గుప్తా, చంద్రశేఖర్ గౌడ్, అచ్చ లక్ష్మయ్య, కొండల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్న ప్రసాద వితరణను ప్రారంభించిన అదనపు కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ అక్టోబర్ 22:-( వార్త మిర్రర్) కార్తీక మాసం ప్రారంభం పురస్కరించుకొని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాధవిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలోఅయ్యప్ప స్వామి, శివ స్వామి, దుర్గామాత మాలధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాధ వితరణ కార్యక్రమం బుధవారం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్అమిత్ ప్రారంభించారు. దాదాపు 2 వేల మంది స్వాములు అన్నప్రాసధ వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాధాలు స్వీకరించారు. పులిమేడు గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డిమాట్లాడుతూ అన్నప్రసాద వితరణ మండల పూజ వరకు కొనసాగుతుందని అన్నారు. మాలధారణ చేసిన స్వాములు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు జరిగే అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి. రాంలింగయ్య, స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, బ్లాక్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ నాయకులు జలందర్ రెడ్డి, అమృతరెడ్డి, జి. జానకిరాం రెడ్డి, రవినాయక్,ఎన్. మట్టారెడ్డి, ఎం.ఎ.సలీం, ఎండి ఆరిఫ్, షేక్ అబ్దుల్లాహ్,




ఎండి మొయిజ్ సిద్దు నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా స్థానికులను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు మాత్రమే డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,

### ఎఐసిసి సెక్రెటరీ విశ్వనాథన్‌లకు వివరించిన

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్,22 అక్టోబర్:తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర కో - ఇంచార్జ్ పి. విశ్వనాథన్ లనుటిపిసిసి ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి తెలియజేశారు. అనంతరం డిసిసి అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగారంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి రంగారెడ్డి జిల్లా స్థానికులకు మాత్రమే కేటాయించాలని, గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కొనసాగుతూ అంకిత భావంతో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులను గుర్తించి రంగా రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని జక్కిడి ప్రభాకర్ రెడ్డి వారిని కోరారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శివ నేత



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 : ప్రజల భవిష్యత్తే ధ్యేయంగా హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా కనుమరుగైన చెరువులకు జీవం పోస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శివ నేత ఈ సందర్భంగా మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజుని తెలంగాణ ప్రజలు, డిఆర్ఎస్ మరియు హైడ్రా బృందలు పండగల జరుపుకుంటున్నాయని శివ నేత తెలియజేశారు...




## ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మ దిన వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పాపి రెడ్డి కాలనీ కి చెందిన శ్రీకాంత్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ బర్త్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాపిరెడ్డి కాలని నుండి మెలతాలతో అట్టహాసంగా బయలు దేరిన బృందం మసీద్ బండ లోనీ అనిల్ కుమార్ యాదవ్ నివాసం వద్దకు భారీ సంఖ్యలో ర్యాలీ గా బయలు దేరిన బృందం అనిల్ కుమార్ యాదవ్ ను శాలువా లతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీ భాయ్, పవన్, కుమార్ , ఉదయ్ అమ్ము, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బధిరుల పాఠశాలను సందర్శించిన ఏకాక్ష్ విద్యార్థులు..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 22....నగరంలోని ఏకాక్ష్ ప్రీ-స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది.. అదే ప్రాంతానికి చెందిన ప్రభుత్వ మూగ, బధిరుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. వారి దినచర్యకు అవసరమైన వస్తువులను అందించారు. అలాగే పిల్లల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడానికి, విద్యతో పాటు క్రీడలలో ఎదగడానికి సహాయపడే కొన్ని క్రీడా సామగ్రిని కూడా విరాళంగా ఇచ్చారు. అక్కడ ప్రతి ఒక్కరినీ ఈ విద్యార్థులు ఉత్సాహంగా, సంతోషంగా పలకరించారు. ఏకాక్ష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ఒక చిన్న ప్రసంగం చేశారు. స్పెషల్ కిడ్స్ ను కలిసే అవకాశం ఇచ్చినందుకు అక్కడి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ కూడా ఏకాక్ష్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు చెప్తూ, మంచి జ్ఞాపకాలను సృష్టించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.



## లాలాపేట్ సంతోష్ స్టీల్ ప్యాలెస్ లో ఘనంగా దీపావళి వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 22...లాలాపేట్ లోని సంతోష్ స్టీల్ ప్యాలస్ లో ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ స్టీల్ ప్యాలెస్ యజమానులు వినియోగదారులకు స్వీట్లు పంపిణీ చేసి టపాసులను కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, లక్ష్మీకాంత్, పుష్పలత, మోనిక, రవి, సాయి కపిల్, కృష్ణవేణి, భవాని తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డీకి వేముల తన్వి ఎంపిక

### - విద్యార్థినికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

అక్టోబర్ 16న సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్%-%14 బాలికల కబడ్డీ పోటీల్లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం, ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని వేముల తన్వి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆమె జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందనీ ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలిపారు. విద్యార్థిని వేముల తన్వి ని, వ్యాయామ ఉపాధ్యాయుని, ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్ ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల బృందం అభినందించి సన్మానం చేశారు. వేముల తన్వి విజయంతో పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జగిత్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన పిడి డి ఆర్ డి ఏ రఘువరన్

**మై భారత (మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జగిత్యాల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు**





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22 : బుధవారం రోజున మైభారత్ ఆధ్వర్యంలో జగిత్యాల్ పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హోరా హోరిగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాలోని వివిధ మండలలో చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పిడి డి ర్ డి ఏ రఘువరన్, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా డివైఎస్ఓ రవికు మార్, డివైఓ రాంబాబు, ఎక్సైజ్ సీఐ విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. పోటీ లో భాగంగా కబడ్డీ విభాగంలో బీర్పూర్, నక్కలపేట జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి. వాలీబాల్ సెమీస్, ఫైనల్స్, అతలెటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి. క్రీడా పోటీలకు వాలీబాల్ 20 జట్లు, కబడ్డీ 14 జట్లు, మహిళా విభాగంలో కబడ్డీ 8 జట్లు, వాలీబాల్ 6 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల్ యువజన వాలంటరీ మారం గణేష్ ప్రోగ్రాం ఆర్గనైజర్, రవితేజ, చందు, హరీష్, సాయి ఆదిత్య, ఇతరులు పాల్గొన్నారు,

# రాయికల్ నుండి శబరిమలకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన తిరుకోవెల సురేందర్, లింగాపూర్ కు చెందిన యాచమనేని దీపక్ లు అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరి సన్నిధానంకు బుధవారం పాదయాత్రగా బయలుదేరారు. రాయికల్ అభినవ శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని రెండవసారి శబరిమాలకు పాదయాత్ర ప్రారంభించారు. 53 రోజులు సాగే ఈ పాదయాత్ర లోక కళ్యాణార్థం, హిందూ ధర్మ విశిష్టత కోసం మా ఈ పాదయాత్రను రెండవసారి చేస్తున్నట్లు తెలిపారు.



# రాయికల్ మండలం లో వివిధ నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు మాజీ ఉప సర్పంచ్, బషీర్ పల్లి కి చెందిన కిషన్ నాయక్ భార్య కాంత అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన సోమ రాజిరెడ్డి భార్య రాధ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను, రాయికల్ మాజీ ఎంపిటిసి బూర్గుల రాజేందర్ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాయికల్ కి చెందిన అనుమల్ల మల్లేశ్వర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట రాయికల్ పట్టణ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# ఓయూలో పీహెచ్.డి ప్రవేశం పొందిన పొగాకు అరవింద్‌కుమార్‌కు దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్- డి.బి.ఎస్.ఏ ఘన సన్మానం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 22...ఉస్మానియా విశ్వవిద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్.డి ప్రవేశం సాధించిన ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రతిభావంతుడు డి.బి.ఎస్.ఏ విద్యార్థి నాయకుడు పొగాకు అరవింద్ కుమార్‌కు దళిత్ బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్- డి.బి.ఎస్.ఏ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘన సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమాన్ని డీ.బీ.ఎస్.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్, పీహెచ్.డి రీసెర్చ్ స్కాలర్ జంగిలి దర్శన్ సమన్వయం చేస్తూ, గ్రామీణ ప్రాంతాలనుంచి విద్యా శిఖరాలకు చేరుకోవడం అరుదైన సాధన అని, అరవింద్ కుమార్ విజయంతో పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు గొప్ప ప్రేరణ లభించిందని, డీ.బీ.ఎస్.ఏ తరపున ఆయన భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ సోశాలజీ డిపార్ట్మెంట్ డా. తిరుపతి , ప్రముఖ ఆర్థికవేత్త ఓయూ రీసెర్చ్ స్కాలర్ ప్రభాకర్ చౌటి , మహాజనగళం వ్యవస్థాపక అధ్యక్షుడు సురేష్ మహాజన, స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకుడు రాజేష్, గిరిజన నాయకుడు సురేష్, డీ.బి.ఎస్.ఏ నాయకులు రాజు, ప్రశాంత్ తదితరులు పొగాకు అరవింద్ కుమార్ సాధించిన ఈ విజయం గ్రామీణ విద్యార్థులకు కొత్త దిశ చూపే ప్రేరణాత్మక ఘట్టమని, తల్లిదండ్రుల కష్టం, పట్టుదల, క్రమశిక్షణ, చదువు పట్ల ఉన్న అభిరుచి కలిసి ఇంతటి విజయానికి దారితీశాయని, సాధనతోనే సార్థకతను చేరుకోవచ్చని ఆయన నిరూపించాడని, భవిష్యత్తులో సివిల్ మరియు స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రంగంలో విలువైన పరిశోధనలు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, యువతకు ఆదర్శంగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొగాకు అరవింద్ కుమార్ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్.డి ప్రవేశం పొందడం తన జీవితంలో ఒక గొప్ప మైలురాయిగా భావిస్తూ, చిన్నప్పటి నుంచీ ఎన్నో సవాళ్లు ఎదురైనా పట్టుదల, క్రమశిక్షణ, ఓపికతో ముందుకు సాగిన ఫలితమే ఈ విజయం అని, చదువు ద్వారానే మన జీవితాన్ని, మన సమాజాన్ని మార్చగలమనే నమ్మకంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపాడు.తన చదువులో సహకరించిన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు,గురువులకు,డీ.బీ.ఎస్.ఏ సంఘానికి ,నా శ్రేయోభిలాషులకు,ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, డా. తిరుపతి, ప్రముఖ ఆర్థికవేత్త ఓయూ రీసర్చ్ స్కాలర్ ప్రభాకర్ చౌటి, మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు సురేష్ మహాజన,స్వేరో స్టూడెంట్ యూనియన్ రాజేష్,డి.బి.ఎస్.ఏ నాయకులు రాజు మహేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గోవుల రవాణాను అడ్డుకొనే క్రమంలో దుండగుడి చేతులో తీవ్ర గాయాలకు గురైన ప్రశాంతును పరామర్శించిన రాంచందర్రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 22... ఘట్కేసర్ వద్ద గోవుల రవాణాను అడ్డుకునే సమయంలో జరిగిన కాల్పుల ఘటనలో తీవ్రంగా గాయపడిన సోను (ప్రశాంత్) ను ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పరామర్శించారు. ఈ ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు.శాంతి పరిరక్షణ కోసం కృషి చేస్తూ గాయపడిన వ్యక్తిపై దాడి జరగడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. బాధితుడి ఆరోగ్యంపై ఆయన విచారం వ్యక్తం చేస్తూ, అతనికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ ఇటువంటి హింసాత్మక చర్యలను ఎప్పటికీ సహించదు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తుంది.

# బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం ఐక్య పిలుపు

## 24న ఇందిరా పార్క్‌లో మహాధర్నా



వార్త మిర్రర్, హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని బీసీ నేతలు హెచ్చరించారు. ఇంటెలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ సాధన సమితి పిలుపునిచ్చిన మహాధర్నా కార్యక్రమం ఈ నెల 24న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో జరగనుంది. ఈ మహాధర్నా విజయవంతం చేయాలన్న లక్ష్యంతో చిరంజీవులు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులను కలుసుకుని మద్దతు కోరారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంగా బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న పోరాటాన్ని రాజకీయ పార్టీలు ఆటబొమ్మగా మార్చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ హామీ ఇచ్చినా చిత్తశుద్ధి లేకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తోంది. అఖిలపక్ష తీర్మానం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 9వ షెడ్యూల్‌లో చట్టబద్ధ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం సరిగా నిర్వర్తించడం లేదు, అని విమర్శించారు. అలాగే ఆయన బీజేపీపై తీవ్రంగా స్పందిస్తూ బీజేపీ బహిరంగంగా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడి బీసీల ఆకాంక్షలను తుంచుతోంది. అది వారి వక్రబుద్ధికి నిదర్శనం, అని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీ గురించిన వ్యాఖ్యల్లో చిరంజీవులు పదేళ్ల పాలనలో కేసీఆర్ ఫాం హౌస్‌లో సేదతీరుతూ బీసీలను నయవంచన చేశారు. ఇప్పుడు గోడమీది పిల్లి మాదిరిగా మౌనంగా ఉన్నారు. కాబట్టి మనం పార్టీలకతీతంగా ఏకమై పోరాటం కొనసాగించాలి, అని పిలుపునిచ్చారు. మన ఆలోచన సాధన సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ చిరంజీవులు నిజాయితీ, పోరాట పటిమ ప్రశంసనీయం. బీసీ రిజర్వేషన్ సాధనలో వారు చేపట్టిన ఉద్యమానికి మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం... 24న జరగబోయే మహాధర్నాలో మా రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా పాల్గొంటుంది, అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజు ( పిడికిలి రాజు) గద్దం నర్సింహా, దొంత ఆనందం, పూస నర్సింహా బెస్త, నేరెళ్ల దేవేందర్ జీ, గుండ్ల ఆంజనేయులు, విద్యాసాగర్, కోరంగి దుర్గ రాణి, పంతంగి విట్టలయ్య, ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు గునిగంటి చంద్రశేఖర్, శ్రీగాది కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి పెద్దవురా బ్రహ్మయ్య రజక, అధికార ప్రతినిధులు మాంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, శంకర్ ప్రజాపతి,లీ దాస్ రాం నాయక్, దొర్తుల లక్ష్మీనారాయణ, అజయ్ కుమార్ యాదవ్, గోర శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభలో బీసీ మేధావులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు విస్తృతంగా హాజరై బీసీలకు 42% రిజర్వేషన్ సాధించకపోతే పోరాటం కొనసాగుతుంది అంటూ నినాదాలు చేశారు.





# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ ఆద్వర్యం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ మనోహర్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు పడిగేల రవీందర్ రెడ్డి మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, ఏఎంసీ సెక్రటరీ, రాయికల్ పట్టణ, మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ కు నివాళులు

ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం, అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత కొమురం భీమ్ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలో కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్స్పెక్టర్ దూది రాజును కలిసిన వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు

మర్రిగూడ, వార్త మిర్రర్ : నాంపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆత్మీయ వాతావరణం నెలకొంది. ప్రముఖ వ్యాపారవేత్త, వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు.. సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు సిఐ రాజును శాలువాతో సన్మానించి, భద్రతా వ్యవస్థ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. సర్కిల్ పరిధిలోని నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మండలాల ప్రజా భద్రత, నేర నియంత్రణ అంశాలపై ఇరువురూ చర్చించారు. వెంకట్ రాములు మాట్లాడుతూ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ బలంగా ఉంది. గ్రామ స్థాయిలో పోలీస్ సేవలు అందరికీ అందుబాటులో ఉండడం అభినందనీయం, అని పేర్కొన్నారు. అలాగే ఆయన వివిఆర్ ఫౌండేషన్ తరఫున పలు సామాజిక సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, శుద్ధి నీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. సిఐ దూది రాజు ఈ సందర్భంగా స్పందిస్తూ సమాజంలో శాంతి, భద్రత కొనసాగాలంటే పోలీస్ వ్యవస్థతో పాటు ప్రజల సహకారం కూడా అవసరం. ఇలాంటి సేవా సంస్థల భాగస్వామ్యం చాలా ప్రోత్సాహకరం, అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# వాటర్ ఫిల్టర్ పునః ప్రారంభం మాజీ కౌన్సిలర్ బత్తుల రాజలక్ష్మి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తాళ్ల సింగారం గ్రామంలో దుర్గమ్మ గడ్డ కాలనీలో గత కొద్ది రోజులుగా వాటర్ ఫిల్టర్ చెడిపోవడం జరిగింది. మాజీ కౌన్సిలర్ బత్తుల రాజలక్ష్మి బొటానిక్ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి మరమ్మతులు చేసి బుధవారం రోజున వాటర్ ఫిల్టర్ ను బొటానిక్ కంపెనీ యజమాన్యం చేతుల మీదుగా ప్రారంభించారు. తనంతరం మాజీ కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తరపున బొటానిక్ కంపెనీ యజమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వాటర్ ను బత్తుల స్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా కాలనీ ప్రజలకు ఉచితంగా ఫిల్టర్ వాటర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు..



### జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైన త్రినిటీ విద్యార్థులు

### చైర్మన్ కే.వి.బి కృష్ణారావు

### ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని త్రినిటి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు పి.నిశాంత్, కే.మనోజ్ కుమార్, కే.వైష్ణవి, జి. అక్షర ఈనెల 19వ తేదీన జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర నాలుగవ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ కే.వి.బి కృష్ణారావు ప్రిన్సిపాల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల 7,8,9 తేదీలలో మహారాష్ట్రలోని షిరిడి లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా క్రీడాకారులను ఉద్దేశించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి బంగారు పథకాన్ని తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



### బోర్నపల్లి చిలక గూడెంలో ఘనంగా దీపావళి,దండారి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 22 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి చిలక గూడెం లో దీపావళి పండుగ సందర్భంగా దండారి వేడుకల్లో పాల్గొని గుస్సాడి నృత్య ప్రదర్శన తిలకించి, జంగుబాయి దేవత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు భాషా, ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి...ప్రకృతిని కాపాడి, సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించేలా ప్రతి దీపావళి ఆదివాసీలు దండారి వేడుకలు జరుపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున,ఎంపీవో సుష్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, పాదం లత, రాజు, కవిత శ్రీనివాస్, సత్యం, ముకీద్, శ్రీనివాస్ గౌడ్, గోపి,ఏఈ ప్రసాద్, రాయికల్ పట్టణ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూకో బ్యాంక్ మరో 150 శాఖలు




న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ప్రభుత్వరంగ సంస్థ యూకో బ్యాంక్ విస్తరణ బాటపట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కొత్తగా 150 శాఖలను ప్రారంభించనున్నట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో అశ్వాని కుమార్ తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,322 శాఖలు ఉండగా, వచ్చే మార్చి నాటికి ఈ సంఖ్య 3,472కి చేరుకోనున్నట్టు చెప్పారు. ఇందుకోసం భారీగా ఉద్యోగులను నియమించుకోనున్నట్టు, వీరిలో ఐటీ, డిజిటల్, సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వారు కూడా ఉండనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ చివరినాటికి బ్యాంక్‌లో 21,266 మంది సిబ్బంది ఉండగా, వీరిలో 70 శాతం మంది సరాసరి వయస్సు 70 ఏండ్ల కంటే తక్కువగా ఉందన్నారు. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ రూ.7,421 కోట్ల ఆదాయంపై రూ.620కోట్ల నికర లాభాన్ని గడించింది.

## సింప్లిజిత్ చేతికి అరేబియన్ సంస్థ

హైదరాబాద్, అక్టోబర్ 21: రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఇన్‌ఫ్రా సేవల సంస్థ సింప్లిజిత్ గ్రూపు.. వ్యాపార విస్తరణలో భాగంగా నూతన రంగంలోకి ప్రవేశించింది. ఇందుకోసం అరేబియన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ(ఏసీసీ) ఇండియాలో మెజార్టీ వాటాను కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో సింప్లిజిత్ గ్రూపు..రియల్టీ, పేపర్ ఉత్పత్తుల ట్రేడింగ్, బ్రాండింగ్ అండ్ కమ్యూనికేషన్స్ వంటి మూడు కొత్త విభాగాల్లోకి ప్రవేశించినట్టు అవుతుందని కంపెనీ ఎండీ అభిజిత్ జయంతి తెలిపారు.



### స్కోడా ఒక్టావియా

### నయా మాడల్.. ధర 49.99 లక్షలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

# చెరువు కట్ట కు గ్రానైట్ రాళ్లతో సిమెంటుతో కట్టను పటిష్టంగా చేయాలి...

### మునుగోడు టిడిపి ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 22

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు టిడిపి ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య తనంతరం మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో నీటి సమస్య చాలా ఉన్నది గత కొద్ది రోజుల నుండి కురిసిన వర్షాల వల్ల మల్కాపురం తెప్పలచెరువు నుండి కైతాపురం లక్కారం గ్రామాలలో చెరువులు నిండి అలుగు ద్వారా చౌటుప్పల చెరువులోకి నీళ్లు వస్తున్నది గత పది సంవత్సరాల నుండి నీటి కొరత తో బాధపడుతున్న ప్రజల యొక్క కోరిక మేరకు భగవంతుడు కరుణించి వర్షాలు పడటం వల్ల కొంత సేద తీర్చిన వాళ్ళు అయినారు. కానీ గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చెరువు మరమ్మత్తుల నిర్మాణంలో చరువ తీసుకొని కట్ట నిర్మాణములు పటిష్టంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే నిర్మాణ పనులకు అధిక మొత్తాన్ని కేటాయించి పటిష్టంగా చేయాలని చౌటుప్పల పట్టణ ప్రజలు కోరుచున్నారు. కట్ట కు గ్రానైట్ రాళ్లతో సిమెంటుతో కట్టను పటిష్టంగా చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కట్టపైనుండి రెండు వాహనాలు వెళ్లే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.చౌటుప్పల్ చిన్న కొండూరు రోడ్డు ఇరుకుగా ఉండటం వలన వాహనాలు రాకపోకలకు అవంతరాయం జరుగుచున్నది. కట్ట పైనుండి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలను సౌకర్యార్థం కోసం పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాము.చౌటుప్పల్ హైవే రోడ్డుపై రోడ్డు నిర్మాణం చేయకుండా కొద్ది నెలల నుండి ఆపి నందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు దీనిపై చొరవ తీసుకోవాలని చెరువు కట్ట నిర్మాణంలో కూడా చొరవ తీసుకొని పనిచేయించాలని కోరుచున్నాము. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షు లు మారగోని అశోక్ గౌడ్,చౌటుప్పల మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, నేలపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం నరసింహ, మండల ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ, మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్, నాయకులు కొయ్యడ నరసింహ,కొమ్మల సంజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ప్రధానమంత్రి సురక్ష బీమా లో చేరాలి




మిర్యాలగూడ , అక్టోబర్ 22:-

( వార్త మిర్రర్) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కార్యక్రమం కింద ప్రతి సంవత్సరం 20 రూపాయలతో ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని స్థానిక మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో వ్యాపారస్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల లోపు వయసున్న కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వర్తకులు ఎవరైనా సరే స్కీము కింద పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో 20 రూపాయల ఇన్సూరెన్స్ చెల్లిస్తే సంవత్సరం మొత్తం యోజనకు వర్తిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం 20 రూపాయలు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలో ప్లాస్టిక్ ఉపయోగించకూడదని మిర్యాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. స్కీం కింద రైస్ మిల్లులో పనిచేసే కార్మికులు, హొటల్లో పనిచేసే వాళ్లు భవన నిర్మాణ కార్మికులు, హాస్పిటల్ లో పనిచేసే వాళ్లు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు కార్మికులు, వలస కార్మికులు వివిధ రంగాల్లో పనిచేసే డెలివరీ బాయ్స్ అందరూ స్కీం కింద మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా సెక్షన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తో స్కీము ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో మెప్మా టిఎం సి పి. బక్కయ్య, సిఒ వెంకటేశ్వర్లు, పట్టణంలోని వర్తక వ్యాపార యజమానులు క్లాత్ మర్చంట్ అసోసియేషన్, డ్రగ్గిస్టు కెమిస్టు అసోసియేషన్, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

### భారీగా తగ్గిన బంగారం ధర



న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు.. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హై రికార్డులతో పరుగులు పెట్టిన రేట్లు.. ఇప్పుడు రివర్స్ గేర్ తీసుకున్నాయి. ఈ క్రమంలోనే దాదాపు వారం రోజుల్లో తులం పసిడి విలువ రూ.10 వేలదాకా, కిలో వెండి రూ.20 వేలవరకు క్షీణించాయి. బుధవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) గోల్డ్ రేటు రూ.1,25,000 నుంచి రూ.1,26,000 మధ్య ఉన్నది. మంగళవారంతో పోల్చితే రూ.4,000 నుంచి రూ.5,000 దిగొచ్చింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) పుత్తడి ధర రూ.1,15,000 నుంచి రూ.1,16,000 పలికింది. ఒక్కరోజులో రూ.4,000 నుంచి 5,000 క్షీణించినట్టు స్థానిక మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక కిలో వెండి ధర రూ.1,65,000గా నమోదైంది. ఈ ఒక్కరోజే రూ.7,000 దిగిరావడం గమనార్హం. నిజానికి దేశీయ స్పాట్ మార్కెట్‌లో ఈ నెల 17న 24 క్యారెట్ తులం బంగారం ధర మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,34,800గా ఉన్నది. అలాగే 14న కిలో వెండి రూ.1,85,000 పలికింది.



## మూరత్ మురిపెం అంతంతే

### సెన్సెక్స్ 63, నిఫ్టీ 25 పాయింట్ల లాభం

ముంబై, అక్టోబర్ 21: దేశీయ స్టాక్ మార్కెట్లో పటాకులు పేలలేవు. దీపావళి సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన మూరత్ ట్రేడింగ్‌లో సూచీలు అంతంత మాత్రంగానే లాభపడ్డాయి. నూతన సంవత్సరం సంవత్ 2082 తొలిరోజు మెరుపులు లేకుండా ముగిశాయి. కేవలం గంటపాటు సాగిన ట్రేడింగ్‌లో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 62.97 పాయింట్లు ఎగబాకి 84,426.34 వద్ద ముగియగా, నిఫ్టీ 25.45 పాయింట్లు అందుకొని 25,868.60 వద్ద ముగిసింది. మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక మూరత్ ట్రేడింగ్ సెషన్ 2.45 గంటలకు ముగిసింది. దీపావళి సందర్భంగా ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ఈరోజు నూతన అకౌంటింగ్ బుక్స్‌ను తెరుస్తారు. ఈ మూరత్ ట్రేడింగ్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్ అత్యధికంగా 1.42 శాతం లాభపడగా, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ షేరు లాభాల్లో ముగిశాయి. కానీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకీ, ట్రెంట్, టీసీఎస్ షేర్లు తగ్గుముఖం పట్టాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఒక్క శాతం వరకు లాభపడ్డాయి. రంగాలవారీగా ఇండస్ట్రియల్స్, టెలికాం, కమోడిటీస్, క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్, మెటల్ రంగ షేర్లు ఒక్క శాతం వరకు పెరుగగా..బ్యాంకింగ్, రియల్టీ రంగ షేర్లు నష్టపోయాయి. మరోవైపు, సంవత్ 2081లో సెన్సెక్స్ 4,974.31 పాయింట్లు లేదా 6.26 శాతం, నిఫ్టీ 1,637.80 పాయింట్లు లేదా 6.76 శాతం రిటర్నులు పంచింది.




## టాటా మోటర్స్ @ లక్ష యూనిట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ మరోసారి సత్తాచాటింది. ప్రస్తుత పండుగ సీజన్‌లో నవరాత్రి నుంచి దీపావళి వరకు(30 రోజుల్లో) లక్ష వాహనాలను విక్రయించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 33 శాతం ఎగబాకినట్టు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా అన్ని వాహన సంస్థలు తమ వాహన ధరలను భారీగా తగ్గించడంతోపాటు పండుగ సీజన్ కూడా తోవడం విక్రయాలకు కలిసొచ్చింది. వీటిలో ఎక్కువ శాతం ఎస్‌యూవీలు కాగా, వీటితోపాటు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా గణనీయమైన వృద్ధిని సాధించాయని టాటా మోటర్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ ఎండీ, సీఈవో శైలేష్ చంద్ర తెలిపారు. ఈ వృద్ధికి ఎస్‌యూవీ వాహనాలు చాలా కీలకంగా మారయని, వీటిలో 38 వేల యూనిట్ల నెక్సాన్ మాడళ్లు అమ్ముడవగా, పంచ్ 32 వేలు ఉన్నాయని చెప్పారు.




## ఎల్‌టీఐమైండ్‌ట్రీ నుంచి వైదొలిగిన దేశ్‌పాండే

న్యూఢిల్లీ, అక్టోబర్ 21: ఎల్‌టీఐమైండ్‌ట్రీ నుంచి నచికేత్ దేశ్‌పాండే వైదొలిగారు. ఈ నెల 31 నుంచి హోల్-టైం డైరెక్టర్‌తోపాటు ప్రెసిడెంట్ పదవి నుంచి వైదొలుగుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఎల్‌టీఐమైండ్‌ట్రీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ..దేశ్‌పాండే సారథ్యంలో కంపెనీ అన్ని రంగాల్లో రాణించిందని, తదుపరి వృద్ధికి ఆయన పునాది వేశారన్నారు.